Regd. No. H/NL 18

విడిప్రతి 50 పైసలు

శుక్రవారం 21-4-1978

విద్యార్థులు

తమ సర్టిఫికెట్లను, డేట్ ఆఫ్ బర్త్, కాండక్టు సర్టిఫికెట్లు కాపీలు తీయుటకు, పదికాలాలపాటు పదిలపరచుకునే సదవకాశం.

జెరాక్స్ (ఫోటోస్టైట్)

ఫోటో ప్రింటింగ్ సర్వీస్

డి. సి. హరిబాబు

ఫోన్ : 649

16/269, కొన్నంగడ్డవారి వీధి

రాధా థియేటర్ ఎదుట - నెల్లూరు

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 49 సంపాదకుడు : నెల్లూరి శ్రీరామమూర్తి సంచిక 16




# జిల్లాలో పార్టీమార్పిళ్లు జరగకుండుటకు కారణం?

## ఉద్దేశ్యం లేకనా? వీలుకాకనా? ప్రతిష్ఠకు వెరచా?

జిల్లా రాజకీయాలు స్తబ్దంగా వున్నాయి. ఇతర జిల్లాల్లో అధికార కాంగ్రెస్ పార్టీలు రంగాన్ని తాత్కాలికంగా ఇందిరా కాంగ్రెస్‌కు వదిలిపెట్టి, తాము గాయాలు మాన్పుకుంటూ, విశ్రాంతి తీసుకుంటున్నారా అనిపిస్తుంది. ఎలక్షన్ ఓటమి ఆఘాతంనుండి ఆ పార్టీల నాయకులు ఇంకా తేరుకున్నట్టు లేదు. ప్రజల్లోకి రావడానికి, పదిమంది ముందు నిలబడడానికి వారింకా వెనకడుగు వేస్తున్నారా అనిపిస్తుంది.

మన జిల్లావరకు పార్టీల మార్పిడికూడా ఏమీలేదు. అన్ని జిల్లాలనుండి ఎంతో మంది కాంగ్రెస్‌వాదులు, శాసనసభ్యులు ఇందిరా కాంగ్రెస్‌లో ప్రవేశించారు కాని,

### జిల్లా రాజకీయాలు

నెల్లూరు జిల్లాలో మాత్రం ఆ మార్పిడి ఇంకా ప్రారంభం కాలేదు. ఎందువల్ల? ఉద్దేశ్యం లేకనా? వీలుకాకనా? ప్రతిష్ఠకు వెరచా? కారణమేమైందీ తెలియడంలేదు.

మేనకూరు గోపాలకృష్ణారెడ్డి వర్గం వాళ్ళు రాష్ట్రంలో ఇందిరా కాంగ్రెస్ మంత్రివర్గం ఏర్పడినప్పుడే ఆ పార్టీలో చేరాలని సంకల్పించారు. ఆ విషయం బయటకు వెలిబుచ్చారు, ప్రయత్నంకూడా చేశారనే అంటారు; మాకు మాత్రం తెలియదు. ఉభయమిత్రుడైన ఒక వ్యక్తి సంధానంకూడా నడిపాడని, కథ చాలా దూరం సుముఖంగానే ముందుకు సాగి, హఠాత్తుగా నిల్చిపోయిందని విశ్వసనీయంగా తెలుస్తున్నారు. వారి వైఖరిలో అకస్మాత్తుగా వచ్చిన ఈ మార్పుకు కారణమేమిటో ఉభయ మిత్రులకే అవగాహన కాలేదు.

ఆనం సంజీవరెడ్డిగారి ఆలోచనేమిటో సరహాసపుడికి అందుబాటులో లేదు. ఆయన ఒక నిర్ణయం తీసుకునేముందు ధ్యానసమాధిలో పోతారు. జ్ఞానోదయమైతే సంప్రతింపులు, తటపటాయింపులు ఏమీ లేకుండా, తాననుకున్న మార్గాన్ని సూటిగా అనుసరిస్తారు. ఆయనకు అధికార కాంగ్రెస్ భవిష్యత్తుమీద ఇంకా ఆశ వుందా? ఇందిరా కాంగ్రెసులో చేరాలనే అభిలాష లేదా? పాంగిఉంగేవరకు, పరిస్థితులు కుదుటబడేవరకు వేచిచూడడం ఆయన అభిమతమా? సంజీవరెడ్డి ఆలోచనాసరళి మనకు తెలియడంలేదు. ఆయన అంతవరకు మర్యాదకోసమైనా జనార్దనరెడ్డిని కలుసుకున్నట్టులేదు; లాంఛనంగా ఫోనులోనైనా అభినందించినట్టులేదు. దాన్నిబట్టి ఒకవేళ ఇందిరా కాంగ్రెస్‌లో ప్రవేశించే వుద్దేశ్యమున్నా, ఆయన ఉన్నస్థాయిలో కాకుండా, ఢిల్లీ అంతస్తులో ప్రముఖుడిగా చేరాలని ఆలోచిస్తున్నాడేమోననిపిస్తుంది. ప్రస్తుతం దేశ రాజకీయాల్లో గిరాకీ గలిగిన పార్లమెంటు సభ్యత్వం ఒకటి ఆయన చేతిలో వుంది. దాన్ని ఆధారం చేసుకొని, నేరుగా ఇందిరాగాంధీతోనే మంతనాలు జరిపి, ఆమె ద్వారానే రాష్ట్ర ఇందిరా కాంగ్రెస్ రాజకీయాల్లోకి విలువతో రావడం ఆయన వుద్దేశ్యంగా వుంటుందేమోనని రాజకీయజ్ఞుల వూహ. పార్లమెంటు సభ్యత్వానికి విలువ పోకపోయినా, లోక్

—తరువాయి 8 వ పేజీలో



*Congratulations*

to

Hon'ble Revenue Minister

**SRI N. JANARDANA REDDY**

A Man of Action & Dynamism

A True representative of the Common man

for having successfully completed his first Tour of the District

May God Bless him with Long Life and Prosperity.

—P. V. RAMANA REDDY

రూ. 3500 లకే రాజ్‌దూత్

మోటారుసైకిలును

మీ స్వంతము చేసుకొనండి!




మిగతా సొమ్మును నెలసరి వాయిదాలలో చెల్లింపు పద్ధతులతో బ్యాంకు రుణములను యిప్పించబడును.

భారతదేశములో ఇదిఒక్కటే 1 లీటర్ పెట్రోలుతో 45 కి. మీటర్లు, 50 కి మీటర్లు స్పీడుతోనడచును

గ్రామ్సు : ఎస్కార్ట్ సేల్ ఫోన్లు : ఆఫీసు 634, నివాసం 1704

M/s. గోల్డ్ ఫీల్డ్స్

6, పాత పోస్టాఫీసు రోడ్డు

నెల్లూరు - 524003 - (ఆంధ్రప్రదేశ్)

